దాసరి నారాయణరావు
నటసామ్రాట్ శ్రీ నాగేశ్వరరావు నటించిన
లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్
శ్రీవారి ముచ్చట్లు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: యస్. ఆర్. అనురాధాదేవి
సంగీతం: చక్రవర్తి కెమెరా: సెల్వరాజ్ ఎడిటింగ్: కృష్ణ ఆర్ట్: భాస్కరరాజు
పూర్ణా రిలీజ్

— తారాగణం —

డాక్టర్. అక్కినేని నాగేశ్వరరావు	జయప్రద
అల్లు రామలింగయ్య	జయసుధ
ప్రభాకరరెడ్డి	రాజసులోచన
చాట్ల శ్రీరాములు	సుకుమారి
విజయకుమార్	నిర్మల
	కవిత

మరియు

కీ. శే. కె.వి. చలం

సాంకేతిక నిపుణులు

కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : దాసరి నారాయణరావు

ఫోటోగ్రఫీ : సెల్వరాజ్

సంగీతం : చక్రవర్తి

ఎడిటర్ : కృష్ణ

కళ : భాస్కరరాజు

నృత్యం : సలీమ్

స్టూడియో : అన్నపూర్ణ

లాబ్ : ప్రసాద్ ఫిల్మ్ లాబోరేటరీ.

ప్రొడ్యూసర్ : ఎన్.ఆర్. అనూరాధ దేవి

కాంతి ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ- 2

కథా సంగ్రహము

ఇది కథ కాదు, జీవితం —
ఒక జీవితం కాదు — ఎన్నో ప్రేమ జీవితాలకు ఒక దర్పణం
ప్రేమకూ పెళ్లికీ త్యాగానికి అజరామరమైన
రూపకల్పన **శ్రీవారి ముచ్చట్లు** —
ఆడదాని జీవితంలో ముచ్చట్లు ఎన్నో విధాలు —
తల్లి కడుపులో వుండగానే జరుగుతుంది — సీమంతపు ముచ్చట్లు
తల్లి ఒడిలో కళ్లు తెరవగానే జరిపిస్తారు—పుట్టిన రోజు ముచ్చట్లు
ఉగ్గుపాలు ఆరగించే సమయంలో ఉయ్యాలలో—ముద్దు ముచ్చట్లు
పదేళ్ల వయసు దాకా లోకం తెలియని — ఆట పాటల ముచ్చట్లు
ప్రాయం రాగానే పలకరించే — పరువాల ముచ్చట్లు
వివాహ బంధం పడగానే వేయి నవ్వుల — శ్రీవారి ముచ్చట్లు
ఈ ముచ్చట్లు కొందరికే ముచ్చట్లు —
మరి కొందరికి అగచాట్లు —
మచ్చలేని మాణిక్యాల వంటి యిద్దరు మగువలు —
ఆ మగువల జీవితాలలో విచిత్రమైన మలుపులు —
ఆ మలుపుల పిలుపులలో ఒక పవిత్రమైన ప్రేమ పూజారి —
ఆ పూజారికి తెలిసిన దొకటే రాదారి —
ఆ దారిలో ఎన్నో ప్రణయ కుసుమాలు —
ఆ మమతలో ఎన్నెన్నో బృందావనాలు.
ఈ ముగ్గురినీ పెనవేసిందొకటే ముడి...
అది అనాదిగా వచ్చే బ్రహ్మముడి...
దాని పర్యవసానం నవరస భరితమైన
ఒక గాథ —
తర తరాలకు నిలిచిపోయే ఒక ప్రేమ కథ —

అదే **శ్రీవారి ముచ్చట్లు**.

పా ట లు

పాట 1 — రచన : శ్రీ దాసరి.

పాడినది : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం,
శ్రీమతి జానకి

పల్లవి :

గోపి :
ఉదయ కిరణ రేఖలో
హృదయ వీణ తీగలో
పాడింది ఒక రాధిక
పలికిందీ రాగమాలిక
యిదే యిదే యిదే నా అభినందన గీతిక ॥ ఉదయ ॥

రాధ :
సరి సరి సరి సరి మమ మమ మమ మమ
సరి సరి సరి సరి సస సస సస సస
రిరిరిరి రిరిరిరి రిరి రిరి రిరి రిరి
గగరిరి గగరిరి గగ రిరి గగ రిరి
సనిని సనినిస రిస రిస రిస గగ రిరి సనిస
ఆ............ఆ............ఆ............

చరణం : 1.

గోపి :
కాశ్మీర అందాలు
బాల భారతి నుదుట తిలకాలు దిద్దగా
పురి విప్పి నాట్యాలు
నాట్య భారతి పాదాల పారాణి అద్దగా
అడుగున అడుగిడి
స్వరమున ముడిపడి
అడుగే పైబడి మనసే తడబడి
మయూరివై కదలాడగా
వయ్యారివై నడయాడగా
యిదే యిదే యిదే నా అభినందన గీతిక ॥ ఉదయ

రాధ :
సరి సని దని సరిస మద నినిస
సరి సని దని సగరి [illegible] సగరి
సరి మప నిస మప నిస నిప పమ
రిమ పని సరి సని సని దని సరిస
ఆ.........ఆ.........ఆ.........
రిస నిగరీ రిసారీ రిసని సరిమ
రిమ రిస సని దని సా సని
సని సని సని సరి మదనిస గమ దప దమ

చరణం:2.గోపి: పయనించు మేఘాలు
నిదురించు సృష్టినే మేలుకొలపగా
రవళించు మువ్వలు
నటరాజు ఆశీస్సులై హారతివ్వగా
స్వరమున స్వరమై
పదమున స్వరమై
పదమే స్వరమై
స్వరమే పరమై దేవతవై అగుపించగా
జీవితమే అర్పించగా
యిదే యిదే యిదే నా అభినందన గీతిక. ॥ ఉదయ ॥

పాట 2 — రచన : శ్రీ దాసరి

పాడినది : శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం
శ్రీమతి సుశీల

పల్లవి :

గోపి :
ఆ...ముక్కు పచ్చలారని కాశ్మీరం
ముక్కు పుడకతో వచ్చింది కాశ్మీరం
దీని వయ్యారం కాశ్మీరం
దీని యవ్వారం కాశ్మీరం
దీని వళ్లంతా కాశ్మీరం
దీన్ని చూస్తే కాశ్మీరం
రాం రాం. రాం. రాం

రాధ : ముక్కు పచ్చలారని కాశ్మీరం
ఆ మూడు ముళ్ళ కొచ్చించి కాశ్మీరం
వీడి మనసంతా కాశ్మీరం
వీడి చూపులన్ని కాశ్మీరం
వీడి మాటలన్ని కాశ్మీరం
వీడ్ని చూస్తే కాశ్మీరం
రావ్ రావ్ రావ్ రావ్

చర:1. గోపి : మొదటిసారి చూసుకుంటె ఊరింతలు
రాధ : ఆపై కలుసుకుంటె ఉడికింతలు
గోపి : కలిసి తిరుగుతుంటె గిలిగింతలు
రాధ : పెళ్ళి దాకా వస్తే అప్పగింతలు
గోపి : మనసు విప్పి కప్పుకుంటె అసలైన సిసలైన
కేరింతలు ॥ ముక్కు ॥

చర: 2. గోపి : ఆ — కళ్ళు కళ్ళు చూసుకుంటె చెలగాటము
రాధ : చెయ్యి చెయ్యి పట్టుకుంటె ఉబలాటము
గోపి : కాలు కాలు మెట్టుకుంటె బులపాటము
రాధ : బుగ్గ బుగ్గ రాసుకుంటె ఉబకాటము
గోపి : మనసు విప్పి కప్పుకుంటె అసలైన సిసలైన
ఆరాటము. ॥ ముక్కు ॥

పాట 3. రచన : శ్రీ దాసరి
పాడినది : శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం
శ్రీమతి సుశీల.

పల్లవి :
గోపి : ఆకాశం ముసురేసింది
ఊరంతా ముసుగేసింది
ముసుగులో పువ్వులు రెండు
ఆడుకుంటున్నాయి పాడుకుంటున్నాయి
ఆడి పాడి కిందా మీదా పడిపోతున్నాయి

ప్రియ : ఆకాశం ముసురేసింది
ఊరంతా ముసుగేసింది
ముసుగులో పువ్వులు రెండు
ఆడుకుంటున్నాయి పాడుకుంటున్నాయి
ఆడి పాడి కిందా మీదా పడిపోతున్నాయి

చరణం : 1.
గోపి : తొలకరి జల్లుల చినుకులలో
గడసరి చినుకుల తాకిడిలో
ప్రియ : మగసిరి గాలుల సైగలలో
ఊపిరి సలపని కౌగిలిలో
గోపి : చెట్టా పట్టా లేసుకుని
చెట్టుల చాటుకు వస్తే
ప్రియ : పిట్టలు కూతలు కూస్తే
తలపై పువ్వులు పడితే
గోపి : మంత్రా లెందుకు తలంబ్రా లెందుకు
బాజాలెందుకు భజంత్రీ లెందుకు
ప్రియ : వ్ప్ ... ఎందుకు ? ॥ ఆకాశం

చరణం : 2.
గోపి : చిరు చిరు నవ్వుల పెదవులపై
కురిసి కురవని ముద్దులలో
ప్రియ : చిరు చిరు చెమటల బుగ్గలపై
తెలిసీ తెలియని సిగ్గులలో
గోపి : బుగ్గా బుగ్గా కలుసుకుని
సిగ్గుల పానుపు వస్తే
ప్రియ : పెదవి పెదవి కలుసుకుని
ముద్దుల రాగంతీస్తే
గోపి : మంత్రా లెందుకు తలంబ్రా లెందుకు
బాజా లెందుకు భజంత్రీ లెందుకు
ప్రియ : వ్ప్ ... ఎందుకు ? ...... ॥ ఆకాశం ॥

పాట 4. రచన : శ్రీ దాసరి

పాడినది : శ్రీ ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం,
శ్రీమతి సుశీల

పల్లవి : గోపి : కాళ్ల గజ్జ కంకాళమ్మ
కాళ్లకు గజ్జెలు ఎక్కడివమ్మా
వేగుచుక్క వెలగా పండు
బుగ్గన చుక్క ఎక్కడిదమ్మా
ప్రియ : పెళ్లి అంటే చుక్క పెట్టుకొచ్చా
రమ్మన్నావంటే గజ్జె లేసుకొచ్చా ॥ కాళ్ళ ॥

చరణం 1.
ప్రియ : నిన్ను చూడగానే నాకు వయసు తెలిసింది
వయసు తెలియగానే పెళ్లి గురుతు కొచ్చింది
రాళ్ల ముట్టెలు రాళ్ళ పోగులు
ఎర్ర గాజులు నల్ల పూసలు
సిద్ధం చేశాను నువ్వు—ఊ—అంటే
రంగంలోకి దిగిపోతాను.
గోపి : పెళ్లి అనగానే నువ్వు గుర్తు కొచ్చావు
నువ్వు గురుతు రాగానే ఆశ చచ్చిపోయింది
కాషాయాలు కమండలాలు
రుద్రాక్షలు పులి చర్మాలు
సిద్ధం చేశాను నువ్వు —ఊ— అంటే
రంగంలోకి దిగి పోతాను. ॥ కాళ్ల ॥

చరణం 2.
ప్రియ : పువ్వు పుట్టగానే గుప్పు గుప్పు మంటుంది
నేను పుట్టగానే నువ్వు నువ్వు అన్నాను
వెండి కంచము పందిరి మంచము
గాలి పించము పూల గుచ్చము
సిద్ధం చేశాను నువ్వు ఊ అంటే
తలుపుకి గడియ పెట్టేస్తాను

గోపి : రాతిరి పూట కలలోకి నువ్వే వచ్చావు
జాతరలోని అమ్మోరిని గురుతుకు తెచ్చావు
వేప మండలు కల్లు కుండలు
కోడి పెట్టలు పసుపు బట్టలు
సిద్ధం చేశాను నువ్వు ఊ అంటే
జాతర పెట్టేస్తాను. ॥ కాళ్ల ॥

పాట 5. రచన : శ్రీ దాసరి

పాడినది శ్రీ ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం,
శ్రీమతి సుశీల.

పల్లవి :
గోపి : సూర్యుని కొకటే ఉదయం — మనిషికి ఒకటే హృదయం
ఆ ఉదయం ఎందరిదో ఈ హృదయం ఎవ్వరిదో ॥ సూర్యుని ॥
రా ధ : తత్తక్ తకణక్ ఝుం — తరికిట తకతక ధిం
తత్తక ణక ధోం — తరికిట తక తళాంగ
తక తక ఝుం — తరికిట తకటుధోం తకిట ఝుం
తకిట ఝుం ఝుం తకిట

చరణం : 1.
గోపి : చీకటి పోకకు వెలుతురు రాకకు — వారధి ఆ ఉదయం
ప్రేమ పోకకు త్యాగం రాకకు — సారధి ఈ హృదయం
అది వెలిగే ఉదయం — ఇది కరిగే హృదయం
ఆ ఉదయం ఎందరిదో—ఈ హృదయం ఎవ్వరిదో ॥ చీకటి ॥
రా ధ : తద్ధిత్ తక ధిమితా — తకధిత్ తక ఝుణతా
తద్ధిత్ తక ధిమి తక తక ధిమి—తధిత్ తకిట తధిం తకిట
తకద్ధిత్ తకతోం తధిం తకిట — తకధిత్ తక ఝుణు.

చరణం : 2.
గోపి : జాబిలి విరిసినా భానుడు వెలిసినా—ఒకటే ఆకాశం
కలలు తీరినా కథలు చెరిగినా — ఒకటే అనురాగం
అది మారని ఆకాశం — ఇది మాయని అనురాగం
ఆకాశం ఎందరిదో — అనురాగం ఎవ్వరిదో. ॥ సూర్యుని ॥

పాట : 6. రచన : శ్రీ దాసరి
పాడినది : శ్రీమతి సుశీల

పల్లవి :

రాధ : తూరుపు తెల తెల వారగనే – తలుపులు తెరిచీ తెరవగనే
చెప్పాలమ్మా శ్రీవారి ముచ్చట్లు
తెలపాలమ్మా నువ్వు పడ్డ అగచాట్లు
శ్రీవారి ముచ్చట్లు శ్రీ శ్రీవారి ముచ్చట్లు

చరణం : 1 :

కలగన్నా మొదటి రాత్రికి తలుపు తెరిచే వేళ యిది
వలదన్నా ఒంటి నిండా సిగ్గు తోచ్చే వేళ యిది
బెదురు చూపుల కనులతో – ఎదురు చూడని వణుకుతో
రెప్పలార్చని ఈ క్షణం – సృష్టికే మూలధనం
తెప్పరిల్లిన మరుక్షణం-ఆడదానికి జన్మ ఫలం ॥ తూరుపు ॥

చరణం : 2 :

ఇన్నాళ్ళ మూగ నోముకు మనసు విప్పే వేళ యిది
ఇన్నేళ్ళా కన్నె పూజకు హారతిచ్చే చోటు యిది
మల్లె పందిరి నీడన తెల్ల పానుపు నడుమున
ఎదురు చూసిన ఈ క్షణం మరువలేని అనుభవం
మరచిపోని ఈ స్థలం ఆడదానికి ఆలయం
ఆడదానికి ఆలయం. ॥ తూరుపు ॥

పాట : 7. రచన : శ్రీ దాసరి
పాడినది : శ్రీమతి సుశీ

పల్లవి :


ప్రియ : తూరుపు తెల తెల వారగనే – తలుపులు తెరచీ తెరవగనే
చెప్పాలమ్మా శ్రీవారి ముచ్చట్లు
తెలపాలమ్మా నువ్వు పడ్డ అగచాట్లు
శ్రీవారి ముచ్చట్లు శ్రీ శ్రీవారి ముచ్చట్లు


ణం : 1 :

కలగన్నా మధుర రాత్రికి – మనసు విరిసే వేళ యిది
వలదన్నా గుండెలోన వలపు పండే వేళ యిది
బెదురు చూపుల కనులతో – ఎదురుచూడని వణుకుతో
రెప్పలార్చని ఈ క్షణం – సృష్టికే మూలధనం
తెప్పరిల్లిన మరుక్షణం—ఆడదానికి జన్మ ఫలం ॥ తూరుపు ॥

ణం : 2 :

యిన్నాళ్ళ మూగ మనసు – నోరు తెరిచే వేళ యిది
యిన్నేళ్ళ త్యాగ నిరతికి – ముడుపు కట్టే వేళ యిది
మల్లె పందిరి నీడన – తెల్ల పానుపు నడుమున
ఎదురు చూసిన ఈ క్షణం – మరువలేని అనుభవం
మరచిపోని ఈ స్థలం – ఆడదానికి ఆలయం
ఆడదానికి ఆలయం ॥ తూరుపు ॥





దాసరి నారాయణరావు
శ్రీవారి ముచ్చట్లు
ఈస్ట్‌మన్ కలర్